# మనం
## నల్లగొండ
సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం । 10 । అక్టోబర్ । 2023 । పేజీలు : 7


## అల్పహార పంపిణి చేసిన అధనపు కలెక్టర్

**తిరుమలగిరి అక్టోబర్ 09 మనం న్యూస్:** మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న అల్పహారాన్ని జిల్లా అధనపు కలెక్టర్ ప్రియాంక సోమవారం పరిశీలించి విద్యార్థులకు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ దండు శ్రీను, పాఠశాల హెచ్ఎం తదితరులు పాల్గోన్నారు.



## ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేంత వరకు వందశాతం ఎన్నికల కమిషన్ నిబంధనలను అమలు చేయాలి

**– జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి**



**భువనగిరి, అక్టోబర్ 9 (మనం న్యూస్):** ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేంత వరకు వంద శాతం ఎన్నికల కమిషన్ నిబంధనలను అమలు చేయాలని జిల్లా కలెక్టరు టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులకు సూచించారు. సోమవారం నాడు సెక్టార్ ఆఫీసర్లకు ఎన్నికల నిర్వహణ, విధి విధానాలు, ఆదర్శ ప్రవర్తనా నియమావళి, పోలింగ్ స్టేషన్ల నిర్వహణపై సెక్టార్ ఆఫీసర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ప్రభుత్వ కార్యాలయాలలో, పబ్లిక్ ప్లేసులలో, కూడళ్ల వద్ద, ప్రయివేటు ఆస్తులలో వాల్ పెయింట్స్, ఫ్లెక్సీలు, ప్రచార సామాగ్రి తొలగింపు, ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ వాహనాలను ఎన్నికల ప్రచారానికి వాడకుండా చూడడం, వెబ్సైట్లలో ఫోటోలు తొలగించడం, అక్రమ మద్యం నిల్వలు, రవాణాపై నిఘా, క్రిటికల్ పోలింగ్ స్టేషన్ల గుర్తింపు, వల్నరబుల్ మ్యాపింగ్, ఓటరు ఇన్ఫర్మేషన్ స్లిప్స్ పంపిణీ వంద శాతం అమలయ్యేలా చూడడం, పోలింగ్ రోజున చేయవలసిన పనులు, ఓటు వేసేందుకు వచ్చేటప్పుడు వెంట తేవలసిన 12 రకాల గుర్తింపు కార్డులపై ప్రచారం, పోలింగ్ స్టేషన్లలో సౌకర్యాలు, పోలింగ్ స్టేషన్ లోపల, పోలింగ్ స్టేషన్ బయట చేపట్ట వలసిన నిబంధనలు, పోలింగ్ రోజున పోలింగు 90 నిమిషాల ముందు మాక్ పోలింగ్ చేయు విధానం, పోలింగ్ ఎజెంట్లు ఉండేలా చూడడం, ప్రభుత్వ అతిథి గృహాలను ఆధీనంలోనికి తీసుకోవడం, రాజకీయ పార్టీలు, అభ్యర్థుల వాహనాలు, ప్రచార సామాగ్రిపై అనుమతులు, పోలింగ్ రోజున వాహనాల అనుమతి, ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా ఓటు వేసే విధానంపై స్వీప్ ప్రచార కార్యక్రమాలు, నిబంధనల ప్రకారం ఓటింగ్ కంపార్ట్మెంట్స్ ఏర్పాటు, ప్రచార కార్యక్రమాలపై పరిశీలన, సి విజిల్ యాప్ ద్వారా వచ్చే ఫిర్యాదులను మానిటరింగ్ చేయడం తదితర ఎన్నికల ప్రక్రియపై అవగాహన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ రోజు ఎన్నికల షెడ్యూలు విడుదల అయినందున ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేంత వరకు వంద శాతం ఎన్నికల కమీషన్ నిబంధనలను పాటించి ఎన్నికల నిర్వహణను సజావుగా నిర్వహించాలని, ఎన్నికల విధి విధానాలపై స్పష్టమైన అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు ఎ.భాస్కరరావు, అడిషనల్ డిసిపి రవి కుమార్, ఎసిపిలు వెంకటరెడ్డి, శివరామిరెడ్డి, వివిధ విభాగాల నోడల్ అధికారులు, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి: కలెక్టర్




**సూర్యాపేట అక్టోబర్ 09 మనం ప్రతినిధి:** రాబోయే ఎన్నికల నిర్వహణలో భాగంగా ఓటర్లకు ఏలాంటి సమస్యలు తలెత్తకుండా పటిష్టమైన చర్యలను తీసుకుని అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ అన్నారు. సోమవారం ఎన్నికల కమీషన్ విడుదల చేసిన ఎన్నికల కోడ్‌పై కలెక్టరేట్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...... నవంబర్ 30 తేదిన ఎన్నికలు నిర్వహించనున్నట్లు పేర్కోన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ నవంబర్ 3వ తేదిన వెలువడుతుందని, నామినేషన్ల స్వీకరణ అదేనెల 10న, 13వ తేదిన నామినేషన్‌ల పరిశీలన, నామినేషన్‌ల ఉపసంహరణ 15న, డిసెంబర్ 3న ఓట్ల లెక్కింపు జరుగుతుందని పేర్కోన్నారు. మొత్తం 1201 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, ఈ కేంద్రాలలో కచ్చితంగా రాంపులు, వీల్ చైర్‌లు, మంచినీటి సౌకర్యం, విద్యుత్, మూత్రశాలలు, వైద్య సేవలు ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కోన్నారు. ఎన్నికల కమీషన్ 80 ఏండ్లు నిండిన వారి కోసం ప్రత్యేక పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని కల్పించిందన్నారు. ఎన్నికల నిర్వహణలో పోలీసులు అప్రమత్తంగా ఉండి పర్యవేక్షించి శాంతియుతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరు తమ ఓటును వినియోగించుకోవాలని, కొత్త ఓటు నమోదు నిరంతర ప్రక్రియఅని ఎన్నికలకు మూడు రోజులు ముందుకూడా ప్రజలు ఓటు నమోదు చేసుకోవచ్చునని పేర్కోన్నారు. ఎన్నికల సమయంలో ఎవరైన అక్రమాలు, అవినీతి, సమస్యలు సృష్టిస్తే సివిజి యాప్‌లో అందుకు సంబంధించిన ఫోటోలు, విడియోలను అప్‌లోడ్ చేయవచ్చునని, పంపిన వారి వ్యక్తిగత సమాచారం ఆ యాప్‌లో ఉండదని, నిర్భయంగా అందులో అప్‌లోడ్ చేయవచ్చునని పేర్కోన్నారు. మొత్తం ఓటర్లు సంఖ్య 963777గా ఉన్నారని తెలిపారు. అనంతరం ఎస్పీ రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ...... పోలీసులు ఎన్నికల ప్రక్రియను నిరంతరం మానిటరింగ్ చేస్తుంటారని, ఎక్కడ ఎలాంటి సమస్య తలెత్తిన వాటిని సివిజిలో అప్‌లోడ్ చేసిన వెంటనే 100 నిమిషాలలో చేరుకుంటారన్నారు. సిసి కెమెరాలు, జిల్లా బోర్డర్‌ల వద్ద నిరంతరం సిబ్బంది అప్రమత్తతో పని చేస్తుంటారని, అక్రమంగా డబ్బు, మద్యం, డ్రగ్ వంటివి జిల్లాలోకి రాకుండా పటిష్టచర్యలు తీసుకుంటున్నట్లు పేర్కోన్నారు. ఈ కార్యక్రమంలో అధనపు కలెక్టర్ ప్రియాంక, అడిషన్ ఎస్పీ నాగేశ్వర్, డీఎస్పీలు నాగభూషణం రవి, సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

# మోగిన ఎన్నికల నగారా

- జిల్లాలో ఎన్నికల కోడ్ అమల్లోకి
- ఎన్నికల ఫిర్యాదులపై వేగంగా స్పందించేందుకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు.
- ఎన్నికల నిబంధనలను రాజకీయ పార్టీలు, అభ్యర్థులు తప్పనిసరిగా పాటించాలి.
- స్వేచ్ఛాయుత, ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించేందుకు ప్రజలు, రాజకీయ పార్టీలు, మీడియా ప్రతినిధులు సహకరించాలి
- లిఎన్నికల షెడ్యూల్, నిబంధనలను పాత్రికేయుల సమావేశంలో వివరించిన కలెక్టర్

7 లో



## ఎన్నికల నిబంధనలను పకడ్బందీగా అమలు చేయడం జరుగుతుంది

**–జిల్లా కలెక్టరు టి.వినయ్ కృష్ణారెడ్డి**



**భువనగిరి, అక్టోబర్ 9 (మనం న్యూస్):** ఎన్నికల నిబంధనలను పకడ్బందీగా అమలు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. సోమవారం నాడు ఆయన విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించినందున ఎన్నికల నిబంధనలు అమలులోనికి వచ్చాయని, నవంబరు 3 వ తేదీన నోటిఫికేషన్ విడుదల..

7లో...

# భువనగిరి ఖిలాపై కాషాయ జెండా ఎగురవేయడం ఖాయం : పి.వి. శ్యామ్ సుందర్ రావు




**భువనగిరి, అక్టోబర్ 9 (మనం న్యూస్):** యాదాద్రి బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర పార్టీ ఇచ్చిన వివిధ కార్యక్రమాల గురించి భువనగిరి అసెంబ్లీ సన్నాహాక సమావేశం సోమవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యాదాద్రి బిజెపి జిల్లా అధ్యక్షులు పి వి శ్యామ్ సుందర్ రావు హాజరయ్యారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి శ్యాంసుందర్రావు మాట్లాడుతూ భువనగిరి నియోజకవర్గంలో కార్యకర్తలందరూ కంకణ బద్ధులై బిజెపి పార్టీ గెలుపు కొరకు ప్రతి బిజెపి కార్యకర్త సైనికుల పనిచేయాలని అన్నారు. అలాగే ప్రతి బూత్ స్థాయి కార్యకర్తలు నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి పథకాల గురించి గ్రామ గ్రామాన వివరించి భారతీయ జనతా పార్టీని గెలుపు దిశగా తీసుకువెళ్లాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కొరకు ప్రధాని నరేంద్ర మోడీ చాలా నిధులు మంజూరు చేశారు. కానీ రాష్ట్ర అధికార పార్టీ కేంద్ర ప్రభుత్వ నిధులను దారి మళ్ళించి తన గొప్పల కోసం సొంత నిధులుగా వాడుకుంటున్నారు అని అన్నారు. ఈ విధంగా కెసిఆర్ చేసే జిమ్మిక్కులకు ప్రజలు లొంగరని నియంత్రుత్వ కేసిఆర్ ను గద్దె దించడమే భారతీయ జనతా పార్టీ లక్ష్యమని, రానున్న రోజుల్లో భువనగిరి ఖిలాపై కాషాయ జెండా ఎగురవేయడం ఖాయమని పి.వి. శ్యామ్ సుందర్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి శ్రీకాంత్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పిఎస్ రవీందర్, కర్నాటి ధనుంజయ, పాశం భాస్కర్, జిల్లా ప్రధాన కార్యదర్శి నల్ల నర్సింగ్ రావు, సిఎన్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ చిక్కా కృష్ణ, ఉపాధ్యక్షులు చందా మహేందర్ గుప్తా, పిట్టల అశోక్, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి జగన్ మోహన్ రెడ్డి, డి లక్ష్మీనారాయణ, బీజేవైఎం అధ్యక్షులు ఏలూరి శ్యామ్, మండల అధ్యక్షులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిట్యాల లో కాన్షిరాం వర్ధంతి సందర్భంగా బి.ఎస్.పి పార్టీ నివాళి



**చిట్యాల, అక్టోబర్ 09(మనం న్యూస్ ):** 1984 ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి సందర్భంగా బహుజన్ సమాజ్ పార్టీ (బి.ఎస్.పి)ని స్థాపించాడు. ఒక ఓటు– ఒక నోటు అనే నినాదంతో ప్రజల దగ్గరకు వెళ్లి వారిచ్చే డబ్బుతోనే ప్రచారం చేశాడు. కులాన్ని నిర్మూలిద్దాం– బహుజన సమాజాన్ని నిర్మిద్దాం అంటూ దేశవ్యాప్తంగా ఉద్యమం చేపట్టాడు. నువ్వు 85 శాతం ఉండగా 15 శాతం మీద ఎందుకు ఆధారపడతావు? నడువు పార్లమెంటు, అసెంబ్లీకి నడువు. నీ కాళ్లమీద నీవే నడువు అంటూ బహుజనులను ఉసిగొల్పాడు. ప్రభుత్వ భూమి అంటే ప్రజల భూమి. ప్రజల భూమి మీద ప్రజలకు హక్కులేదా? అనేవాడు మాన్యవర్ కాన్షిరాం. "కులాన్ని కులంతోనే జయించాలని" కులాన్ని రాజకీయ ఆయుధంగా వాడుకున్నాడు. యూపిలోని చమార్లనే పునాదిగా చేసుకొని పంజాబ్, హర్యానా, ఢిల్లీ, కాశ్మీర్, బీహార్, మధ్యప్రదేశ్, యూపీ లలో ఇతర కులాలను కలుపుకొని పార్టీని బలోపేతం చేశాడు. మాయావతిని నాల్గు సార్లు ముఖ్యమంత్రిగా చేశాడు. 1984లో ప్రారంభమైన బిఎస్పి 1996 నాటికి జాతీయ పార్టీగా ఎదిగింది. ఇదంతా చేసింది ఆ మహనీయుడే కాన్షిరాం గారు. అయితే ఆయన వర్ధంతిని సోమవారం చిట్యాల మండలంలోని మహనీయుల చౌక్ వద్ద బి.ఎస్.పి ఆధ్వర్యంలో జర్పారు. నివాళులు అర్పించారు ఇందులో మండల అధ్యక్షుడు గ్యారా శేఖర్, నార్కట్ పల్లి మండల అధ్యక్షులు చెర్కుపల్లి శాంతి కుమార్, చిట్యాల మండల కోశాధికారి మునుగోటి సత్తయ్య, పట్టణ అధ్యక్షుడు ఆవిరేండ్ల ఆవిరేడ్ల ప్రశాంత్ , కార్యదర్శి అన్ని మల్ల సైదులు, మధ్యాహ్న భోజన పథకం కార్మిక నాయకురాలు మేడి హంస ,చందు,కోటి, నాగరాజు.,మహేష్, సంతోష్, నోముల విజయ, వస్కుల ధనమ్మ జిట్ట మల్లమ్మ ఆవులఅనసూర్య తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ చీరల పంపిణీ: సర్పంచ్ శ్రీదేవి శ్రీనివాస్



**చింతపల్లి అక్టోబర్ 9 (మనం న్యూస్):** చింతపల్లి మండలం గొడ కొండ్ల గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కొండూరు శ్రీదేవి శ్రీనివాస్ మహిళలకు సోమవారం బతుకమ్మ చీరల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చే స ు కో వా ల ని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి తిరుపతయ్య పాల్గొన్నారు.

# నాంపల్లి రెవిన్యూ డివిజన్ కోసం సంపూర్ణ బంద్ విజయవంతం



**మనం న్యూస్ నాంపల్లి:**
పూర్వపు తాలూకా కేంద్రమైన నాంపల్లి ని మర్రిగూడెం, చింతపల్లి, గుర్రంపూడ్ మండలాలతో కలిపి రెవిన్యూ డివిజన్ గా ఏర్పాటు చేస్తేనే నాంపల్లి అభివృద్ధి సాధ్యమవుతుందని, లేదంటే మరింత వెనుకబాటుకు గురవుతుందని, ప్రభుత్వం వెంటనే స్పందించి రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్షాలు, ప్రజా సంఘాలు, రెవిన్యూ డివిజన్ సాధన సమితి నాంపల్లి మండల బంద్ కు పిలుపునివ్వగా సోమవారం జరిగిన బంద్ సంపూర్ణంగా విజయవంతమైంది. బ్యాంకులు, వాణిజ్య సంస్థలు, కిరాణా దుకాణాలు, హెూటల్లు, పెట్రోల్ బంకులు, సినిమా హాలు, కిల్లి కోట్లు , కూరగాయల దుకాణాలు, మంగళ షాపులు స్వచ్ఛందంగా బంద్ పాటించాయి. వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. దూర ప్రాంతాల నుండి వచ్చే బస్సులను ఎలాంటి ఆటంకం కలిగించకుండా ఆందోళనకారులు నిర్ణీత ప్రదేశాలకు పంపించారు. అంబేద్కర్ చౌరస్తా, అంగడి బజార్, బస్టాండ్ ప్రాంతాలు నిర్మానుష్యంగా బంద్ కారణంగా కనిపించాయి. నాంపల్లి రెవెన్యూ డివిజన్ సాధన సమితి, అఖిలపక్షాలు, ప్రజా సంఘాల నాయకులు బంద్ ను విజయవంతం చేయడానికి వివిధ వర్గాల ప్రజలతో మాట్లాడి బంద్ ను ముందుండి నడిపించారు. రెవిన్యూ డివిజన్ ఉద్యమకారులు స్థానిక తహసిల్దార్ కార్యాలయానికి వెళ్లి డిప్యూటీ తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. నాంపల్లి ని రెవెన్యూ డివిజన్ చేయాలని, వంద పడకల ఆసుపత్రి, బస్ డిపో, బస్ స్టేషన్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఇంజనీరింగ్ కళాశాల, రెసిడెన్షియల్ స్కూల్, బస్ డిపో, బస్ స్టేషన్, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, ఐటిఐ, మండలానికి నాలుగు వైపులా నాలుగు వరసల రహదారులు నిర్మించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.కార్యక్రమంలో జాతీయ అంబేద్కర్ యువ కేంద్రం అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్ట్ గాలెంక గురుపాదం, సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఊరి పక్క వెంకటయ్య, టిడిపి మండల అధ్యక్ష కార్యదర్శులు మొగుదాల పార్వతమ్మ, మంగి మహేష్, బీజేవైఎం జిల్లా కోశాధికారి పానుగంటి మహేష్ గౌడ్, మండల శాఖ అధ్యక్షుడు నాంపల్లి సతీష్, బంద్ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అనంతరం స్థానిక డిప్యూటీ తహసిల్దార్ కు వినతి పత్రం సమర్పించారు.

# ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు



**నడిగూడెం, అక్టోబర్09(మనం న్యూస్):** మండల పరిధిలోని రత్నవరం గ్రామం నుండి తెల్లబల్లి షెల్లు ప్రధాన రహదారి పక్కనే విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లతో ప్రమాదకరంగా ఉన్న సంబంధిత అధికారులు స్పందించడం లేదని రైతులు గ్రామస్థులు వపోతున్నారు. చిన్నపిల్లలు రైతులు గోర్ల కాపరులు భారీ వాహనాలు ఆటువైపుగా వెళితే ప్రమాదవశాత్తు ప్రమాదం జరిగితే ప్రాణాలు పోయే ప్రమాదం ఉన్నదని రైతులు వాపోతున్నారు. సంబంధిత అధికారులు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని రైతులు వాపోయారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ట్రాన్స్‌ఫార్మర్‌ను ఎత్తులో నిర్మించి చుట్టు ఫినిషింగ్ ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా నివారించాలన్నారు.

### నాగారం నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన సైదులుగౌడ్

**నాగారం, అక్టోబర్09(మనం న్యూస్):** నాగారం మండల నూతన ఎస్ఐగా ఎర్ర సైదులుగౌడ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఆయన సూర్యాపేట టౌన్ ఎస్ఐగా పని చేశారు. ఇంతక ముందు పని చేసినా నాగారం ఎస్ఐ జి. ముత్తయ్యపై పలువురి ఫిర్యాదుల మేరకు క్రమశిక్షణ చర్యలలో భాగంగా బదిలీపై సూర్యాపేట విఆర్‌కు అటాచ్ చేస్తూ ఎస్పీ రాజేంద్రప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు.

# ఘనంగా కాన్షిరాం 17వ వర్ధంతి వేడుకలు



**జాజిరెడ్డిగూడెం, అక్టోబర్09(మనం న్యూస్):** బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు కన్షిరాం 17వ వర్ధంతి వేడుకలను జాజిరెడ్డిగూడెం మండలం అర్వపల్లిలో బహుజన్ సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు చెరుకుపల్లి లక్ష్మణ్ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలవమాల వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి శ్రీను,బహుజన కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ జీడి వెంకన్న మాట్లాడుతూ బహుజన్ సమాజ్ కాన్షీరాం ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షులు మల్లెపాక వెంకటేష్, ఉపాధ్యక్షురాలు కమటం శోభబాయ్, కొండగడుపుల నవీన్, సురారపు వెంకటాద్రి, జలేందర్, ఈదుల యాదగిరి, కొమ్ము జయరాజు తదితరులు పాల్గొన్నారు.

# బైక్ ఢీ కొని యాచకుడు మృతి



**జాజిరెడ్డిగూడెం, అక్టోబర్09 (మనం న్యూస్):** బైక్ ఢీ కొని యాచకుడు మృతి చెందిన సంఘటన ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెల్పిన వివరాల ప్రకారం...... శాలిగౌరారం మండలంలోని చౌల్లగూడెం గ్రామం వైపు నుండి పెర్కాకొండారం గ్రామం వైపు ఎన్‌హెచ్ 365పై నడుచుకుంటూ వెళుతుండగా ఎదురుగా వచ్చిన బైక్ ఢీ కొనడంతో తీవ్ర గాయాలైయ్యాయి. వెంటనే 108లో ఆసుపత్రిలో తరలించగా చికత్స పొందుతూ నల్లగొండ జనరల ఆసుపత్రిలో మృతి చెందారు. ఇట్టి వివరాల కోసం శాలిగౌరారం పోలీస్ వారిని సంప్రదించలని ఎస్ఐ అంజిరెడ్డి తెలిపారు.

# సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు అందించాలి





**గరిడేపల్లి/పాలకీడు, అక్టోబర్9,మనంన్యూస్:** తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు అర్హులైన నిరుపేదలకు కాకుండా బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అందిస్తున్నారని ఆరోపిస్తూ సోమవారం మండల పరిధిలోని పరెడ్డిగూడెం గ్రామంలో గ్రామరైతులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పిల్లుట్ల సత్యం మాట్లాడుతూ.... దళితబంధు పథకంలో లబ్దిదారుల ఎంపికలో అర్హులను కాకుండా అధికార పార్టీకి చెందిన కార్యకర్తలను, అనర్హులను ఎంపిక చేశారని ఆరోపించారు. గ్రామసర్పంచ్ అర్హులైన దళితులను కాకుండా తన బీనామీలకు యూనిట్లను మంజూరు చేశారని వాటిని రద్దు చేసి అర్హులైన వారికి అందించాలన్నారు. దీనిపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టి అర్హులైన పేదప్రజలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామకాంగ్రెస్ పార్టీనాయకులు మల్లారెడ్డి, నర్సిరెడ్డి, బాలిరెడ్డి, దళితసంఘం నాయకులు పిట్టల రమేష్, నర్సయ్య, మిన్నయ్య, క్రాంతి, నాగార్జున, సునీత, తదితరులు పాల్గొన్నారు.

**పాలకీడులో...** మండల కేంద్రంలోని హనుమయ్యగూడెం, పాలకీడు గ్రామాల్లో సోమవారం అర్హులైన దళితులకు దళితబంధు పథకం అనర్హులకు ఇచ్చారని ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా చేపట్టి ఎంపీడీవో వెంకటాచారికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి అనంతరం ప్రకాష్, మాతంగి యేసురత్నం, వెంకటి, సందీప్, నాగరాజు, మంగయ్య, వెంకయ్య, కల్పన, ప్రసంగి, జానయ్య, సురేష్, సామెల్, సుజాతలు పాల్గొన్నారు.

# రెండు పడకల డ్రాను తక్షణమే రద్దు చేయాలి: సంకినేని




**సూర్యాపేట టౌన్ అక్టోబర్ 09 మనం న్యూస్:** నిరుపేదలకు ఇవ్వాల్సిన రెండుపడకల గదులను అధికార ప్రభుత్వం తమ పార్టికి చెందిన కార్యకర్తలకు కేటాయించిందని, ఇటివల జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన డ్రా పద్దతి అంతా అక్రమంగా జరిగిందని తక్షణమే ఆ డ్రాను రద్దుచేయాలని రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్రావు ఆరోపించారు. సోమవారం ఆయన నివాసంలో నిర్వహించిన పత్రికవిలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. సందర్భంగా మాట్లాడుతూ..... డ్రాపద్దతి కాదు అది డ్రామ పద్దతని విమర్శించారు. అర్హులైన వారికి దక్కాల్సిన డబుల్ బెడ్‌రూమ్‌లు అనర్హులకు అందజేసి, నిరుపేదలకు రోజువారి కూలీపనులు చేస్తున్న అసలు ఇండ్లులేని వారికి ఇండ్లను కేటాయించలేదన్నారు. మంత్రి జగదీష్‌రెడ్డి ఇలాకాలో అక్రమాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని, అక్కడ అర్హులకు కాకుండా, అనర్హులకు మాత్రమే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని ఆరోపించారు. దళితబంధు, బీసి బంధు, డబుల్ బెడ్‌రూమ్‌ల పంపిణి, ఆఖరికి సిఎం రీలీఫ్ ఫండ్ ైసత ం అర్హ్వలకు అందజేయడంలేదని విమర్శించారు. డబుల్ బెడ్‌రూమ్‌ల డ్రాలో తమకు ఇండ్లు రాలేదని అర్హులైన మైనార్టీ మహిళలు కొందరు, పూటగడవక రోజు కూలీ పనులు చేసుకుంటున్న వారు మున్సిపల్ కమీషనర్ రామాంజుల రెడ్డి దగ్గరికివెళ్లి ప్రశ్నిస్తే వారిని ఇష్టానుసారంగా దుర్భాషలాడాడని పేర్కొన్నారు. కొద్దిరోజుల క్రితం మంత్రి పేరుతో గొడ గడియారాలు పంపిణి చేశారని ఆ సొమ్మంత అక్రమంగా సంపాధించినదని, ప్రజా వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్న మంత్రి తప్పకుండా మూల్యం చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఇతర పార్టీలకు చెందిన కార్యకర్తలను మభ్యపెట్టి సంక్షేమ పథకాల పేరుతో తమ పార్టీలోకి తీసుకుంటున్నారని, ఇది ప్రతిపక్ష పార్టీలను బలహీన పరిచేందుకు చేస్తున్న కుట్రలో భాగమని పేర్కోన్నారు. మంత్రిని నమ్ముకుని ఇంతకాలం ఉన్న కార్యకర్తలే తగిన బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎండి అబిద్, కట్కూరి కార్తిక్, మీర్ అక్బర్, ధనుంజయ్, నర్సింహ తదితరులు పాల్గోన్నారు.

# రూ. 1కోటి 19లక్షల సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపనలు



**హుజూర్‌నగర్,అక్టోబర్9,మనంన్యూస్:** హుజూర్‌నగర్ మున్సిపల్ పరిధిలోని పలు వార్డులలో పట్టణ ప్రగతి, ఫైనాన్స్ కమిషన్ నిధుల నుండి మంజూరైన రూ. 1కోటి 19లక్షల విలువైన 39 సీసీ రోడ్డు పనులకు సోమవారం మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చనరవి వార్డు కౌన్సిలర్లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... పట్టణ ప్రగతిలో భాగంగా మంజూరైన నిధులతో పలు వార్డులలో సీసీ రోడ్డు పనులకు నిధులు కేటాయించి వాటిని పూర్తి చేస్తామన్నారు. సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టి అన్ని మౌలిక వసతులు కల్పించి పట్టణాన్ని అన్ని రంగాల్లో ముందుంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ బీఆర్ ఎస్ అధ్యక్షులు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, కౌన్సిలర్లు కొమ్ము శ్రీను, జక్కుల శంభయ్య, ఓరుగంటి నాగేశ్వర్‌రావు, దొంగరి మంగమ్మ, గుండా ఫణికుమారి, కస్తాల శ్రావన్‌కుమార్, కుంట ఉపేంద్రసైదులు, అమరబోయిన సతీష్, గంగరాజు, వీర్లపాటి గాయత్రిభాస్కర్, యడ్ల విజయ్, తండు సాయిరాం, అర్చన, శీలం సైదులు, నారాబోయిన నర్సింహారావు, వార్డుప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కాన్షిరాం ఆశయాలను సాధించాలి



**సూర్యాపేట టౌన్ అక్టోబర్ 09 మనం న్యూస్:** కాన్షిరాం ఆశయాలను సాధించాలని బహుజన సమాజ్ పార్టీ సూర్యాపేట నియోజకవర్గ ఇంచార్జ్, 13వ వార్డు కౌన్సిలర్ వట్టె రేణుక అన్నారు. సోమవారం కాన్షిరాం 17వ వర్థంతి సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... అన్ని కులాలను ఏకం చేసేందుకు సైకిల్ పై గ్రామగ్రామాన తిరిగి తన సిద్దాంతాన్ని ప్రచారం చేసిన త్యాగశీలి కాన్షిరాం అని పేర్కోన్నారు. రాజ్యాధికారమే బహుజనుల లక్ష్యంగా పని చేసిన మహనీయుడు ఆయన అని పేర్కోన్నారు. ఆయన చెప్పిన పొలిటికల్ పవర్ ఈజ్ మాస్టర్ కీ అనే నినాదాన్ని ప్రజల్లోకి క్షేత్రస్థాయిలో తీసుకెళ్లి ఆశయసాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కొండ బీమయ్యగౌడ్, దాసరి శ్రీను, రాములు, వెంకన్న, అంబేద్కర్, ఉపేందర్, సుధాకర్, తదితరులు పాల్గోన్నారు.

## తెలంగాణలో వచ్చేది కాంగ్రెస్సే

**సూర్యాపేట టౌన్ అక్టోబర్ 09 మనం న్యూస్:** రాష్ట్రంలో రాబోయే ఎన్నికల్లో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీనే అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పెద్దిరెడ్డి రాజా అన్నారు. సోమవారం ఆయన నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... సిఎం కేసిఆర్ పాలనలో రాష్ట్రంలో అవినీతి అక్రమాలు పెరిగిపోయాయని, దీనికి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తీసుకువచ్చిన 6 పథకాలతో బిఆర్ఎస్ పార్టీ మైండ్ బ్లాంక్ అయ్యిందని అన్నారు. మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి కుల సంఘాలు, యూనియన్లకు శంకుస్థాపనను ఏలాంటి ప్రొసిడింగ్ లేకుండా చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు శనగాని రాంబాబు, నేరెళ్ల మధు, సూరయ్య, శ్రీనివాస్, గిరిగౌడ్, రమేష్, ఉపేందర్, బాబు, గిరి, సాజిత్ తదితరులు పాల్గోన్నారు.

## మధ్యాహ్నా భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**– సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను**



**హుజూర్‌నగర్,అక్టోబర్9,మనంన్యూస్:** మధ్యాహ్నా భోజన కార్మికుల సమ్యలు పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో చేస్తున్న మధ్యాహ్నా భోజన కార్మికుల నిరసన కార్యక్రమం సోమవారంకు 11వ రోజుకు చేరింది. ఈ దీక్షలకు సీఐటీయూ నాయకులు మద్దతు ప్రకటించాచు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను మాట్లాడుతూ.... గత 30సంవత్సరాలుగా మధ్యాహ్నా భోజన కార్మికులు చాలిచాలని వేతనాలతో నెలనెల వేతనాలు రాకున్న దుర్భర పరిస్థితులలో విధులు నిర్వహిస్తున్నారని జీవో 8ప్రకారం మధ్యాహ్నా భోజన కార్మికులకు రూ. 18వేల వేతనం, పీఎఫ్, ఈఎఫ్, పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్నా భోజన కార్మికులు సూరమ్మ, లక్ష్మీ, నాగమణి, మంగమ్మ, సత్యవతి, విశాలంధ్రా, వరలక్ష్మీ, పద్మ, సంరాజ్యం, వెంకటమ్మ, సావిత్రి, వీరమ్మలు పాల్గొన్నారు.

# నేడు మిర్యాలగూడ పట్టణంలో జరిగే ప్రగతి నివేదన సభను విజయవంతం చేయాలి

**–బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీను నాయక్**

**అడవిదేవులపల్లి, అక్టోబర్ 9, (మనం న్యూస్ ) :** అడవిదేవులపల్లి మండలం బంగారికుంట తండా గ్రామపంచాయతీ లోని చింత చెట్టుతండా, బంగారికుంట తండా లోని బిఆర్ఎస్ కుటుంబ సభ్యులు,గ్రామ ప్రజలకు కార్యకర్తలతో సోమవారం నాడు %దీ=ూ% పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీను సన్నహక సమావేశం నిర్వహించినారు.ఈ సందర్భంగా సర్పంచ్ కుర్ర సుజాత, ఎంపీటీసీ కుర్ర కాంతి కృష్ణ కాంత్ ఏర్పాటు చేసిన సమావేశం లో పాల్గొని వారు మాట్లాడుతూ నేడు మిర్యాలగూడ పట్టణంలో శాసనసభ్యులు నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత నల్లమోతు భాస్కర రావు అధ్యక్షతన నేడు మిర్యాలగూడ పట్టణంలోని %చీూ% క్యాంపు గ్రౌండ్ లో మధ్యాహ్నం 1.00 గంటలకు జరిగే ప్రగతి నివేదన సభకు ముఖ్య అతిథులు గా తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మాత్యులు కల్వకుంట్ల తారక రామారావు , విద్యుత్ శాఖ మాత్యులు గుంతకండ్ల జగదీష్ రెడ్డి లు విచ్చేయుచున్నారు.. కావున తామందరూ భారీ సంఖ్యలో తరలివచ్చి అట్టి సభను విజయవంతం చేయగలరని కోరి నారు . ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు అజ్మీర శ్రీను, కరంతోతు రంగా, కుర్ర రంగా, సేవా , గోలా,కుర్ర రాజు, గాంగ్య , బికారి, సీతారామ్,మూడవత్ బాలు, రమావత్ బాసు, నేనావత్ స్వామి, నేనావత్ బాలు, హంక్యా, దంజ, బంగ్య, యువజన సంఘం నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## సీసీ రోడ్డు డ్రైనేజ్ నిర్మాణ పనులు ప్రారంభించిన ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్

**మునుగోడు అక్టోబర్ 09(మనం న్యూస్):** మునుగోడు మండల కేంద్రంలో ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గత వారంలో పలు వార్డులలో సందర్శించి సమస్యలు తెలుసుకొని వెంటనే నిర్మాణ పనులకు 1,3వ వార్డులలో 25 లక్షల విలువగల సిసి రోడ్డు నిర్మాణ పనులకు మరియు 4,8,9,10 వార్డులలో డ్రైనేజీ నిర్మాణ పనుల గాను %జుణూ% నిధులనుంచి సుమారు 10లక్షలు కేటాయించారు. ఇట్టి పనులను ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్ సోమవారం కొబ్బరికాయ కొట్టారు .ఈ కార్యక్రమంలో సర్పంచ్ మిర్యాల వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ పందుల పవిత్ర శీను, జూనియర్ పాల్వాయి గోవర్ధన్ రెడ్డి, ఈద శరత్ బాబు, వార్డ్ మెంబర్స్ పందుల నరసింహ, యాట రామస్వామి, యడవెల్లి సురేష్, శంకర్ రెడ్డి, ఈద రాములు, మిర్యాల మధుకర్, టౌన్ ప్రెసిడెంట్ రావిరాల కుమారస్వామి, దుబ్బ రాజశేఖర్, దుబ్బరవి, పందుల లింగస్వామి, పోలే రాజు, పందుల స్వామి, శ్రీనివాస చారి, కాలనీవాసులు చింతపల్లి లచ్చయ్య, అంజయ్య, గోలి విజయ కుమారి, గాలి ఎట్టమ్మ, ముచ్చపోతుల పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## మోత్కూరు మండలాన్ని రెవిన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించాలి

**మోత్కూర్ :** మోత్కూరు మండలాన్ని రెవిన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ను కోరారు.సోమవారం బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో పోస్ట్ కార్డుల ఉద్యమాన్ని చేపట్టి ముఖ్యమంత్రి కేసీఆర్ కు ఆ కార్డులను పంపించారు. .ఈ సందర్భంగా బుర్ర శ్రీనివాస్ గౌడ్ గతంలో తాలూకా కేంద్రంగా కొనసాగిన మోత్కూరు మండలం పాలకుల వైఫల్యం వలన అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందన్నారు.నాడు రామన్నపేట , నేడు తుంగతుర్తి నియోజకవర్గంలో పెద్ద మండలమైన మోత్కూరు పేరు గొప్ప ఊరు దిబ్బ అన్నట్లుగా ఉందన్నారు. ఉమ్మడి నల్లగొండ ప్రస్తుతం (యాదాద్రి భువనగిరి) జిల్లాలో అంత్యంత వెనుకబడిన మండలంటే మోత్కూరు నే నని చెప్పారు. ఇక్కడ రెవిన్యూ డివిజన్ లేకపోవడం వల్ల వివిధ పనులపై జిల్లా కేంద్రమైన యాదాద్రి భువనగిరి వెళ్లాలంటే 42 కి.మీ. వెళ్లాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తంచేశారు రెవిన్యూ డివిజన్ కార్యాలయానికి భువనగిరి ప్రజలు వెళ్తున్నా క్రమంలో పనులు సకాలంలో పూర్తి కావడం లేదని తద్వారా ఒక్కొక్కరు 4, 5 రోజులు పని వృధా చేసుకొని వెళ్ళవలసి వస్తుందని దీంతో పేద, మధ్య తరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల ఆకాంక్ష అనుసరించి రాష్ట్ర ప్రభుత్వం కొత్త, మండలాలు రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తున్నందున భౌగోళికంగా అన్ని విధాలుగా ఉన్న మోత్కూరును రెవిన్యూ డివిజన్ ను చేయవల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పై ఉందన్నారు.తెలంగాణ మలిదశ ఉద్యమానికి పురుడు పోసి ప్రాణాలర్పించిన కాసోజు శ్రీకాంతాచారి జన్మించిన సొంతమండలమన్నారు. మోత్కూరు రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేసినట్లతే మోత్కూరు తో పాటు, గుండాల, ఆత్మకూరు (ఎం) అడ్డగూడూరు, మోట కొండూరు, కొత్తగా ఏర్పాటు కానున్న అమ్మనబోలు, మత్యాద్రి వేములకొండ మండలాలను కలుపుతూ చేస్తే ఆయా మండలాల ప్రజలకు మంచి సౌకర్యం ఉంటుందని తెలిపారు.



## గ్రామ పంచాయతీ నూతన భవన నిర్మాణానికి శంఖుస్థాపన చేసిన సర్పంచ్ పేలపూడి మధు

**మనం మోత్కూర్ :** మోత్కూరు మండలంలోని పొడిచేడు గ్రామ పంచాయతీ నూతన భవన నిర్మాణానికి సోమవారం గ్రామ సర్పంచ్ పేలపూడి మధు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, తమ గ్రామానికి స్థానిక శాసన సభ్యులు గాధరి కిషోర్ కుమార్, సహకారంతో నూతన హంగులతో భవనం నిర్మించేందుకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఎం ఎన్ ఆర్ ఇ జి ఎస్ నిధుల ద్వారా దాదాపు 20 లక్షల రూపాయలను మంజూరు చేసినట్లు తెలిపారు .ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ దీటి సంధ్యారాణి సందీప్, నాయకులు పేలపూడి సత్యనారాయణ చౌదరి, కసోజు శంకరమ్మ, బోయపల్లి సైదులు, వార్డు సభ్యులు దేందే యాదగిరి, బుంగ పరమేష్, తోంట సుగుణమ్మ, నాయకులు మల్లం అనిత, కట్టంగూరు సైదులు, బండ లింగయ్య, జిట్ట బిక్షం, రచ్చ శంకర్, వంగల రమేష్,జెట్టా కృష్ణ, జిట్ట లక్ష్మయ్య,బండ రామ నర్సయ్య, దిటి కృష్ణ,కడమంచి రాంబాబు, గ్రామ ప్రజా ప్రతినిధి లు, నాయకులు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సాగర్ లో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ ఫ్లాగ్ మార్చ్..



**నాగార్జునసాగర్ అక్టోబర్ 9 మనం న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని కేంద్ర బలగాలైన 99 ఆర్ ఎఫ్ రాపిడ్ యాక్షన్ ఫోర్స్, హైదరాబాదు వారు నాగార్జునసాగర్,పైలాన్ కాలనీలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా విజయపురి టౌన్ సీఐ బీసన్న మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఆ ఎన్నికల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు, సంఘ విద్రోహ చర్యలు జరగకుండా ఎన్నికల ముందు సంఘవిద్రోహులకు ఒక హెచ్చరికలా బలమైన సందేశాన్ని ఈ ఫ్లాగ్ మార్చ్ ద్వారా ఇవ్వడం జరిగిందని,అదేవిధంగా అందరికీ ఒక అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో కేంద్ర బలగాలైన రాపిడ్ యాక్షన్ ఫోర్స్ తో సాగర్ లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందని ఈ మార్చ్ లో మొత్తం 60 మంది రాపిడ్ యాక్షన్ ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారని అన్నారు. అదేవిధంగా డిప్యూటీ కమాండెంట్ ఏకే శర్మ,మాట్లాడుతూ ఇంతకుముందు నల్లగొండలో ఈ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందని ఆ తర్వాత నాగార్జునసాగర్ లో నిర్వహిస్తున్నామని ఈ ఫ్లాగ్ మార్చ్ యొక్క ముఖ్య ఉద్దేశం ఎన్నికల సమయంలో లా అండ్ ఆర్డర్స్ ప్రాబ్లం రాకుండా ఉండాలనే ఉద్దేశంతో ఈ మార్చ్ నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ సంపత్ డిప్యూటీ కమాండెంట్ డిపి బాగే, స్థానిక పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత దంత వైద్య శిబిరంలో పాల్గొన్న ఎంపీటీసీ భీమనపల్లి సైదులు.



**మునుగోడు అక్టోబర్ 09(మనం న్యూస్):** మునుగోడు మండల కేంద్ర పరిధిలోని కిష్టపురం గ్రామంలో సోమవారం రోజున నార్కట్ పల్లి కామినేని ఉచిత దంత వైద్య శిబిర ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు ఎంపీటీసీ భీమనపల్లి సైదులు దంతాల చికిత్స చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరం ద్వారా దంతాల చికిత్స చేయడం కామినేని డాక్టర్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో. పీ ఆర్పో గణేష్, నరసింహారావు, డాక్టర్ కావ్య, మంజూష, రిషిత, లత, నవీన్,మనీష, హరీష్ కుమార్, రాములు, సాయి, కొండయ్య, మాశయ, బ్రహ్మచారి, వెంకన్న, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నందికొండ నూతన మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు



**నాగార్జునసాగర్ అక్టోబర్ 9 మనం న్యూస్:** నందికొండ మున్సిపల్ కమిషనర్గా ప్రభాకర్ రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో హైదరాబాద్ డి టి సి పి డైరెక్టర్గా పనిచేస్తున్న ప్రభాకర్ రెడ్డి నందికొండ మున్సిపల్ కమిషనర్గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేర కు నందికొండ మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్గా ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు. గతంలో నందికొండ మున్సిపల్ కమిషనర్ గా హాలియా మున్సిపల్ కమిషనర్ రామిరెడ్డి ఇంచార్జ్ కమిషనర్ గా బాధ్యతలు నిర్వహించారు అతని స్థానంలో రెగ్యులర్ కమిషనర్ గా ప్రభాకర్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు.

## సీజన్ వ్యాధుల నివారణకు గ్రామాలలో, వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలి

**–సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి**

**మోత్కూర్** :గ్రామాలలో, విష జ్వరాలు ప్రభలుతున్నందున, సీజన్ వ్యాధుల నివారణకు ప్రభుత్వం గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బోల్లు యాదగిరి, మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు కోరారు. మోత్కూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, సీపీఎం పార్టీ అధ్వర్యంలో సోమవారం సందర్శించారు, విష జ్వరాల నివారణకు గ్రామాలలో హెల్త్ క్యాంపులు పెట్టాలని కోరుతూ, డాక్టర్ కు వినతి పత్రాన్ని అందజేశారు అనంతరం వారు మాట్లాడుతూ, ఇటీవలి కాలంలో, గ్రామాలలో విష జ్వరాలతో, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, కొన్ని ప్రాంతాలలో ప్రాణాపాయ పరిస్థితులు తలెత్తుతున్నాయని, ఆందోళన వ్యక్తం చేశారు. వాతావరణ మార్పుల కారణంగా, ప్రజలు డెంగ్యూ, మలేరియా, టైఫ్యాడ్, లాంటి ప్రమాదకరమైన, జ్వరాల బారిన పడుతున్నారని అన్నారు. కావలసిన మందులను అందుబాటులో ఉంచి, గ్రామాలలో వైద్య శిబిరాలు పెట్టాలని కోరారు. ప్రజల ప్రాణాలను కాపాడెందుకు, ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని, కోరారు. ప్రజలు నివసించే ప్రాంతాలలో, పారిశుధ్యం సక్రమంగా ఉండేలా చూడాలని, నీరు కలుషితం కాకుండా, మురుగు నీరు నిల్వ, ఉండకుండా చూడాలని కోరారు. గ్రామ పంచాయితీ స్థాయిలో,



పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించటంతో పాటు, దోమల నివారణకు ఫాగింగ్, బ్లీచింగ్, చల్లే విధంగా చర్యలు చేపట్టాలని కోరారుఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, మండల కమిటీ సభ్యులు కందుకూరి నర్సింహ, బండి రవి, మల్లేశం, కందుకూరి అంజమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**మోత్కూర్** : గ్రంథాలయాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రంథాలయ ఛైర్మెన్ జడల అమరేందర్. అన్నారు సోమవారం మోత్కూరు మండలం పాలడుగు గ్రామంలో గ్రంథాలయాన్ని ప్రారంభించారు ఈ సంధర్బంగా సర్పంచ్ మర్రి పెల్లి యాదయ్య మాట్లాడుతూ. విద్యావేత్తగా ఉన్న నేను నా చిరకాల కోరికను మొదట్లో ప్రజాప్రతినిధిగా అయినా సందర్భంలోనే ఈ అక్షర నిలయ వేదికను నెలకొల్పాలనే సంకల్పాన్ని ఎంచుకున్నా నని, ఇంతటితో కాకుండా తమ గ్రామ యువకులకు అవసరమైన పోటీ పరీక్షల పుస్తకాలు, మరియు గ్రామ పెద్దలకు అవసరమైన చరిత్ర సంపుటాలు, ఇతిహాసాలు ,శతకాలు మొదలగు అన్ని రకాల సామాగ్రిని దాతల సహకారంతో సమకూరుస్తానని తెలిపారు అనంతరం చైర్మన్ జడల అమరేందర్ మాట్లాడుతూ మా సహకారం పూర్తి స్థాయిలో అందిస్తానని ముఖ్యంగా యువకులు రోజు వారి దిన చర్య మాదిరిగానే గ్రంథాలయ దర్శనం అలవాటు చేసుకోవాలని, మీకు అవసరమైన న్యూస్ పేపర్స్, పుస్తకాలను తాము అందిస్తూ, మరికొన్ని డిమాండ్ పుస్తకాలను మీ దగ్గరలోని శాఖల ద్వారా సమకురుస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎడ్ల భగవంత్, వార్డు సభ్యులు ముప్పిడి నర్సిహ్మా, ఎడ్ల



వెన్నెల నర్సిహ్మా,సింగిరెడ్డి వెంకట్ రెడ్డి, మిడిదొడ్డి పారిజాత మల్లేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గడిగల మురళీధర్ ,కార్యదర్శి గర్ధాసు శోభన్,రైతు కోఆర్డినేటర్ సింగిరెడ్డి నర్సిహ్మా రెడ్డి,మరియు గ్రామ పెద్దలు అంతటి నర్సయ్య,యాస నర్సిరెడ్డి,అంతటి వెంకటయ్య,మర్రిపెల్లి చంద్రయ్య,బొడిగే మచ్చగిరి,కొంపెల్లి అంజయ్య,ఎండీ హబీబ్,ముక్కర్ల మహేష్ , నిమ్మల సురేష్,పులుగం వెంకట్ రెడ్డి, నరేష్,రవి, రాజు, ప్రశాంత్ నరేందర్ ,రాజేశ్వరి, కృష్ణ,అంజయ్య సోమయ్య ,మురళి పాల్గొనడం జరిగినది.

## మాజీ మున్సిపల్ చైర్మన్ జక్కుల వెంకయ్య త్వరగా కోలుకోవాలి

**హుజూర్‌నగర్,అక్టోబర్9, మనంన్యూస్:**
హుజూర్‌నగర్ మాజీ మున్సిపల్ చైర్మన్ జక్కుల వెంకయ్య ఇటీవల గుండెకు సంబంధించిన సమస్యతో ఓపెన్ హార్ట్ సర్జరీ జరిగింది. సోమవారం జక్కుల వెంకయ్యను మాజీ కౌన్సిలర్లు పరామర్శించారు. జక్కుల వెంకయ్య త్వరగా కోలుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు తేజవత్ రవినాయక్, కంకనాల పుల్లయ్య, జడ శ్రీనివాస్, యర్రంశెట్టి పిచ్చయ్య, యల్లావుల రాములు,



చింతకాయల రాము, శీలం శ్రీను, బెల్లంకొండ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో పాడి గేదె, ఆవులు మృతి

**అడవిదేవులపల్లి, అక్టోబర్ 09(మనం న్యూస్):**
నల్గొండ జిల్లా అడవిదేవులపల్లి మండలం హామంతాండలో గ్రామ శివారులో ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతంతో రెండు ఆవులు,పాడి గేదె మృతి చెందాయి. హాము తండా గ్రామానికి చెందిన .. కుర్ర భికు అనే రైతుకు సంబంధించిన 2 ఆవులు, ఒక పాడిగేదే విద్యుత్ ఘాతానికి గురై చనిపొయినాయి . . దింతో దాదాపుగా 2 లక్షల దాకా ఆస్తినష్టం జరిగిందని బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేసారు.. సంబంధిత అధికారులు స్పందించి బాధిత రైతును ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.



## నేటి ప్రగతి నివేదన సభను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాలుట్ల బాబయ్య పిలుపునిచ్చారు



**మాడుగుల పల్లి అక్టోబర్ 10 (మనం ప్రతినిధి ) :** ప్రగతి నివేదన సభను విజయవంతం చేయాలని మండల పార్టీ అధ్యక్షుడు పాలుట్ల బాబయ్య పేర్కొన్నారు. నేటి జరగబోయే ప్రగతి నివేదన సభకు మిర్యాలగూడ నియోజకవర్గం మాడుగుల పల్లి మండలం నుండి 10000 కార్యకర్తలతో ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు ఆయన వెంట జిల్లా కోఆప్షన్ మోషనలి పిఏసిఎస్ చైర్మన్ జేరిపోతుల రాములు గౌడ్ ఆయన వెంట ఉన్నారు.

## నేడు ప్రగతి నివేదన సభను విజయవంతం చేయండి

**–బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కూరాకుల చిన రామయ్య**



**అడవిదేవులపల్లి, అక్టోబర్ 9, (మనం న్యూస్ ) :** నేడు మిర్యాలగూడ గూడ పట్టణం నందు జరిగే ప్రగతి నివేదన సభను విజయవంతం చేయాలని సోమవారం మండల కేంద్రంలో ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తల సమావేశం లో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కూరాకుల చిన రామయ్య కోరినారు. నేడు మధ్యాహ్నం 1గంటలకు మిర్యాలగూడ పట్టణం లో %చీూ% క్యాంప్ గ్రౌండ్ లో జరుగు ప్రగతి నీవేదన సభకు పురపాలక మరియు ఐటీ శాఖ మాత్యులు మన ప్రియతమ నాయకులు కల్వకుంట్ల తారకరామారావు వస్తున్న సందర్భంగా అడవిదేవులపల్లి మండల ప్రజలు మరియు %దీ=ూ% పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు ప్రతివక్కరు ఈ కార్యక్రమానికి హాజరై కేటీఆర్ బహిరంగ సభను విజయవంతం చేసి మన ప్రియతమ నాయకులు ఎమ్మెల్యే .భాస్కరరావు ని రానున్న ఎన్నికలలో అఖండ మెజారిటీ తో గెలిపించవలసిందిగా ఆయన కోరినారు.

## అఖిలపక్ష నాయకుల ఆధ్వర్యంలో బంద్ సంపూర్ణం.




**మునుగోడు అక్టోబర్ 09(మనం న్యూస్):** మునుగోడు మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో అఖిలపక్ష నాయకులు ఆధ్వర్యంలో సోమవారం రోజున బందుకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలాన్ని రెవిన్యూ డివిజన్ గా మున్సిపాలిటీగా ప్రకటించాలి 50 పడకల ఆసుపత్రి, ప్రభుత్వ ఇంటర్, డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాలలు డీఎస్పీ కార్యాలయం సబ్ కోర్టు ఏర్పాటు చేయాలని నియోజకవర్గ కేంద్ర హక్కుల సాధన సమితి జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో అఖిలపక్ష నాయకులు రాస్తోరోకో ధర్నా చేపట్టారు. షాపు యాజమాన్య సంఘాలు వ్యాపారులు నాయకులు బందుకు సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో. సర్పంచ్ మిర్యాల వెంకటేశ్వర్లు, పాలకూరి నరసింహ గౌడ్, పాల్వాయి చెన్నారెడ్డి, చాపల శ్రీను, సాగర్ల లింగస్వామి, ఎండి అన్వర్, సురిగి నరసింహ గౌడ్, మేకల శ్రీనివాస్ రెడ్డి, నక్క వెంకన్న, బిసం విజయ్, మునుగోటి సాయి, ఆరేళ్ల సైదులు, యసరాని దినేష్, బొడ్డు యాదయ్య, ఈదులకంటి కైలాసం, పోలే వెంకటేశ్వర్లు, పందుల సురేష్, పందుల హరీష్, మాధగోని వెంకటేశ్వర్లు, మాల్గా యాదయ్య, సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మోగిన ఎన్నికల నగారా

**నల్గొండ -అక్టోబర్ 9 (మనం ప్రతినిధి ):** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో ఈనెల 9 నుంచి ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అర్.వి.కర్ణ న్ తెలిపారు.నల్గొండ జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలలో ఉంటుందన్నారు.సోమవారం మధ్యాహ్నం ఎన్నికల షెడ్యూల్ విడుదల నేపథ్యంలో ఎన్నికల షెడ్యూల్ ,నిబంధనలను కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అర్.వి.కర్ణన్ పాత్రికేయుల సమావేశంలో వివరించారు. కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం రాష్ట్ర శాసనసభ ఎన్నికలకు సంబంధించి నవంబర్ 3వ తేదీన నోటిఫికేషన్ విడుదల అవుతుందని జిల్లా కలెక్టర్ చెప్పారు. నవంబర్ 3వ తేదీ నుంచి నామినేషన్లను స్వీకరించనున్నారు. నామినేషన్ల స్వీకరణకు చివరి తేదీ నవంబర్ 10.13న స్క్రూట్నీ నిర్వహించనున్నారు. నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ నవంబర్ 15. నవంబర్ 30వ తేదీన ఎన్నికలు నిర్వహించి, డిసెంబర్ 3న కౌంటింగ్ చేయనున్నట్లు పేర్కొన్నారు.ఎన్నికల ప్రవర్తన నియమావళిని నిక్కచ్చిగా అమలు చేసేందుకు సమీకృత జిల్లా కార్యాలయాల సమావేశ మందిరంలో సమీకృత కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు. 1950 నెంబర్, కంట్రోల్ రూమ్, %చీ+=ూ% ,సి-విజిల్ కు వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఆరు నియోజకవర్గాలు ఉండగా దేవరకొండ, నాగార్జునసాగర్, మిర్యాలగూడ, నల్లగొండ, నియోజకవర్గాలు పూర్తిగా మన జిల్లాలోని ఉన్నాయి. మిగతా రెండు నియోజకవర్గాలైన మునుగోడు, నకరికల్ మాత్రం ఇతర జిల్లాల మండలాలతో కలిసి ఉన్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో మొత్తం 14,26,480 మంది ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. ట్రాన్స్ జెండర్లు 120 మంది ఉండగా, మహిళా ఓటర్లు 7,17,436 మంది, పురుష ఓటర్లు 7,08,924 మంది ఉన్నట్లు వివరించారు. జిల్లాలో మొత్తం 1766 పోలింగ్ స్టేషన్లో ఉండగా, పట్టణ ప్రాంతాలలో 356, గ్రామీణ ప్రాంతాలలో 1410 ఉన్నట్లు తెలిపారు. అంతేగాక ప్రతి నియోజకవర్గంలో స్త్రీలకు, వయోవృద్ధులు, వికలాంగులకు, యువత కోసం ప్రత్యేక నమూనా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. జిల్లాలో మొత్తం 521 పోలింగ్ స్టేషన్లు సమస్యాత్మకంగా ఉన్నాయన్నారు. సి-విజిల్ ద్వారా వచ్చే ఫిర్యాదులను ఫ్లయింగ్ స్క్వాడ్ ల ద్వారా పరిష్కరిస్తామన్నారు. ఎంసీఎంసి కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా వ్యయ నిర్ధారణ టీములను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పట్టుబడిన నగదును సీజ్ చేయడానికి జెడ్పి సీఈవో,డి.సి. ఓ ట్రెజరీ ఆఫీసర్ల చేత ఒక కమిటీ పని పనిచేస్తుందని తెలిపారు. ఎన్నికల నిర్వహణ కోసం మొత్తం 10,177 మందిని నియమించినట్లు తెలిపారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు అత్యధిక మంది ఓటింగ్ లో పాల్గొనేలా కృషి చేయాలని తెలిపినందున మీడియా ద్వారా ఓటర్లను చైతన్యపరిచి ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకునేలా కృషి చేయాలని ఆయన కోరారు. . ఇతర సమాచారం కొరకు టోల్ ఫ్రీ నెంబర్ 1950 ను సంప్రదించాలన్నారు. ఇక నుండి రాజకీయ పార్టీలు సభలు నామినేషన్ వేయకముందు నిర్వహిస్తే ఆ ఖర్చులను పార్టీల ఖర్చుల కిందకు వస్తాయన్నారు. అదే అభ్యర్థి నామినేషన్ వేస్తే ఆరోజు నుండి ఆ అభ్యర్థి ఖర్చులకి కిందకు వస్తాయన్నారు. జిల్లా ఎస్పీ అపూర్వరావు మాట్లాడుతూ, భారత ఎన్నికల సంఘం సూచనల మేరకు పోలీస్ శాఖ తరపున ఫ్లైయింగ్ స్క్వాడ్ లు, చెక్ పోస్టు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అంతేగాక ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలీస్ బందోబస్తుకు సెంట్రల్ ఫోర్స్ కూడా వస్తుందని ఆమె తెలిపారు. అదే విధంగా జిల్లాలో మధ్యము, డబ్బు పంపిణీని అరికడతామని ఆమె అన్నారు. అదేవిధంగా రాజకీయ పార్టీల సభలు నిర్వహించాలంటే ఉదయం 6 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు మాత్రమే అనుమతి ఇస్తాం అన్నారు. లా అండ్ ఆర్డర్ కచ్చితంగా అమలు చేసి ఎన్నికల నిర్వహణ సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ జై శ్రీనివాస్, %ఱ=ూ% శ్రీనివాస్, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిబంధనలను పకడ్బందీగా అమలు చేయడం జరుగుతుంది

(మొదటిపేజీ తరువాయి)

అవుతుందని, నవంబరు 30 న పోలింగ్, డిసెంబరు 3 న కౌంటింగ్ జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని 17 మండలాలలో 12 మండలాలు జిల్లాలోని రెండు నియోజక వర్గాలకు సంబంధించినవని, వీటిలో ఇవిఎం యంత్రాలతో పాటు అన్ని పనులను నిర్వహించడం జరుగుతుందని, మిగిలిన 5 మండలాలకు సంబంధించి పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు, సిబ్బంది నియామకం మన జిల్లా యంత్రాంగమే నిర్వహిస్తుందని, ఇవిఎం యంత్రాలు, ర్యాండమైజేషన్ మాత్రము సంబంధిత జిల్లాల హెడ్ క్వార్టర్స్ వారు నిర్వహిస్తారని తెలిపారు. 17 మండలాలలకు సంబంధించి ఎన్ఫోర్స్మెంట్, ఎన్నికల కోడ్ ను మన జిల్లా యంత్రాంగమే పర్యవేక్షిస్తుందని తెలిపారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఎంసిసి టీములకు సంబంధించి ఎన్నికల శిక్షణ ఇచ్చామని, కోడ్ అమలులోనికి వచ్చిన వెంటనే ఫ్లయింగ్ స్క్వాడ్, టీములను క్షేత్రస్థాయికి పంపించడం జరిగిందని తెలిపారు. జిల్లా కలెక్టరేటులో 1950 నెంబరు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. సి విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదులను స్వీకరిస్తామని, వంద నిమిషాలలో ఫిర్యాదును పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ఈ యాప్ ను ఎవరైనా డౌన్ లోడ్ చేసుకోవచ్చునని తెలిపారు. ఓటరు నమోదు సంబంధించి నామినేషన్ ఆఖరు రోజు వరకు కూడా దరఖాస్తులను పరిష్కరిస్తామని తెలిపారు. రెండవ సవరణ జాబితా ద్వారా 5407 దరఖాస్తులను (డెత్, డూప్లికేట్, మై గ్రేట్)కు సంబంధించి వివిధ కారణములతో తొలగించడం జరిగిందని, ఇందుకు సంబంధించి ప్రతి ఒక్క దరఖాస్తును పర్సనల్ గా పరిశీలించడం జరిగిందని తెలిపారు. స్టాటిస్టికల్ సర్వైవల్ టీములు నియోజక వర్గానికి 3 చొప్పున చెక్ పోస్టుల వద్ద 24 గంటల నిఘా నిర్వహియని తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన యువతను వివిధ ప్రచార కార్యక్రమాల ద్వారా ఓటర్లుగా నమోదు చేయడం జరిగిందని తెలిపారు. మీడియా సిబ్బంది కూడా తమ ఓటును ఓటరు హెల్ప్ లైన్ ద్వారా చెక్ చేసుకోవాలని, లేని వారు ఓటు నమోదు చేసుకోవాలని సూచించారు. ఎన్నికల నిబంధనల ననుసరించి గత 2018 ఎన్నికలలో 53 కేసులు నమోదు చేయడం, 53 లక్షల 29 వేల రూపాయలు పట్టుకోవడం జరిగిందని, 236 మందిని బైండోవర్ చేయడం జరిగిందని, 17 ఆయుధాలను సరెండర్ చేసుకోవడం జరిగిందని, 2019 ఎన్నికలలో 39 కేసులు నమోదు కావడం జరిగిందని, 12 లక్షల 50 వేల 400 రూపాయలు పట్టుకోవడం జరిగిందని తెలిపారు బెల్ట్ షాప్లు ఉండకుండా, అక్రమ మద్యం రవాణా జరుగకుండా నిఘా ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఓటరు ఎపిక్ కార్డులు పోస్టాఫీసుల ద్వారా పంపిణీ చేస్తామని, సోషల్ మీడియాపై పర్యవేక్షణ ఉంటుందని, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, రిసీవింగ్ కేంద్రాలు, కౌంటిక్ కేంద్రాలకు ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టరు ఎ. భాస్కరరావు, ఎన్నికల సూపరింటెండెంట్ నాగేశ్వరాచారి తదితరులు పాల్గొన్నారు.

## చండూర్ దుర్గ భవాని భూమి పూజ

**చండూరు - అక్టోబర్ 9 (మనం న్యూస్ ):** చండూరు మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డులో శ్రీ కనుక దుర్గా భవాని దేవీ నవరాత్రుల్లో ఉత్సవాలలో భాగంగా సోమవారం రోజు లిభూమి పూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన చండూరు మున్సిపాలిటీ 1వ వార్డ్ కౌన్సిలర్,రైతు సమన్వయను సమితి జిల్లా సభ్యుడు కోడి వెంకన్న ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు 4వ వార్డు అధ్యక్షులు ఇరిగి రామకృష్ణ గారు, భవాని యూత్ అధ్యక్షులు పనస లింగస్వామి గారు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మారగోని విజయ్ కుమార్ గారు, భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులు ఆంద్కిక పరమేష్ గారు,మారగోని వెంకన్న గారు , భవాని యూత్ ఉపాధ్యక్షులు బోయపల్లి సతీష్ గౌడ్ గారు, భూతరాజు నరసింహ బోయపల్లి కిరణ్ గౌడ్, నకరెకంటి కిరణ్ గౌడ్, మారగోని లింగస్వామి గౌడ్ సింగపురం మహేందర్ రెడ్డి అంబల్ల శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు



## రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ అందజేయాలి

**– రైతుసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సూర్యనారాయణ**



**హుజూర్‌నగర్,అక్టోబర్7, మనం న్యూస్:** తెలంగాణ ప్రభుత్వం రైతులకు రూ. లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామన్న హామీని పూర్తిస్థాయిలో అమలు చేయాలని కోరుతూ సోమవారం రైతుసంఘం ఆధ్వర్యంలో ఆర్డివోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతుసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొప్పోజు సూర్యనారాయణ మాట్లాడుతూ.... 2018 డిసెంబర్ నెలలో రూ. లక్ష రూపాయలు రుణం తీసుకున్న రైతులకు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి ఈ 5సంవత్సరాల కాలంలో తీసుకున్న రుణం కాస్తా వడ్డీ, ఆపరాధ రుసుముకే సరిపోయిందని రుణమాఫీ కూడా పూర్తిస్థాయిలో రైతులందరికి కాలేదన్నారు. తక్షణమే రుణమాఫీ కాని రైతులకు వెంటనే మాఫీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం నాయకులు గరిడేపల్లి సీపీఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు, రైతు సంఘం నాయకులు జక్కుల రమేష్, రమణ, ఇడుపుగంటి రవికుమార్‌లు పాల్గొన్నారు.

## గిరిజన రైతులకు కూరగాయల విత్తనాలు పంపిణీ




**గరిడేపల్లి,అక్టోబర్9,మనంన్యూస్:** మండల పరిధిలోని గడ్డిపల్లి గ్రామంలో కృషి విజ్ఞాన కేంద్రంలో సోమవారం గిరిజన ఉప ప్రణాళికలో భాగంగా కూరగాయల పంటలు వేసుకునే గిరిజన రైతులకు కీలక ఉత్పత్తులను పంపిణీ చేసినట్లు కేవికే ఇంచార్జ్ డా. లవకుమార్ తెలిపారు. కూరగాయల పంటలు వేసుకునే గిరిజన రైతులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో కేవికే శాస్త్రవేత్త ఆదర్శ్, నరేష్, రైతులు రవి, గోపి, రాములు, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## వేములకొండ ను మండలం గా ప్రకటించినందుకు ప్రజల హర్షం



**వలిగొండ, అక్టోబర్ 9 (మనం న్యూస్):** భువనగిరి నియోజకవర్గ లోని వలిగొండ మండలం నుండి వేములకొండ, అరూరు, గంగాపురం, వెంకటాపురం, ముద్దాపురం, చిత్తాపురం, గోపరాజు పల్లి, నర్సాపురం దుప్పెల్లి 10 గ్రామలతో మత్స్యాద్రి వేములకొండ అరూర్ మండలంగా నూతనంగా మండలం ఏర్పాటు చేస్తున్నట్టు జి ఓ జారీ చేసి నూతన మండలాన్ని ఇచ్చిన సిఎం కేసీఆర్ కి, మరియు మున్సిపల్ ఐటీ మంత్రి కేటీఆర్ కి , జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి కి భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి కి వేములకొండ పరిసర గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా వేములకొండ మండలం ఏర్పడడానికి సహకరించిన స్థానిక తాహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఆడపడుచులకు కేసీఆర్ బతుకమ్మ కానుక



**చింతపల్లి అక్టోబర్ 9(మనం న్యూస్):** బతుకమ్మ పండుగకు ఇంటి ఆడపడుచులను గౌరవించుకోవడం మన సంప్రదాయమని నల్లగొండ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి అన్నారు.సోమవారం చింతపల్లి మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో బతుకమ్మ చీరల పంపిణీ చేశారు.అనంతరం ఆమె మాట్లాడుతూ తెలంగాణ ఆడపడుచులకు ఒక ఇంటి పెద్దగా,పెద్దన్నగా ముఖ్యమంత్రి కేసీఆర్ బతుకమ్మ చీరలను కానుకగా ఇస్తున్నారని తెలిపారు.బతుకమ్మ చీరలు ఆడబిడ్డలకు పండగ కానుకగా ఇస్తూ అటు నేతన్నలకు బాసటగా నిలిచారని అన్నారు.గత ప్రభుత్వాలకు,కేసిఆర్ పాలనకు తేడా చూడాలని,గతంలో కరెంటు లేక ఇబ్బంది పడేదని ఇప్పుడు వద్దన్నా కరెంటు వస్తోందని తెలిపారు.రైతులు వ్యసాయం చేయాలని పెట్టుబడికి రెండు దఫాలుగా ఎకరానికి రూ.10వేలు రైతు బంధు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అని అన్నారు. ఆసరా పెన్షన్లతో వృద్ధులకు, వికలాంగులకు ఆత్మగౌరవం పెరిగిందని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి,ఉప సర్పంచ్ నక్కనమోని ప్రేమలత పరమేశ బిఆర్ఎస్ నాయకులు అండేకార్ అశోక్, బాదేపల్లి నిరంజన్ గౌడ్,సిమర్ల శ్రీను యాదవ్,వార్డు సభ్యులు ఆలంపల్లి శ్రీను,నక్కనమోని శ్రీను,కార్యదర్శి బాలు యాదవ్,అంగన్వాడీ టీచర్స్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.